మేడే వేడుకలు

- ఆయా సంఘాల కార్యాలయాల వద్ద పతాకావిష్కరణలు

కల్వకుర్తి/కల్వకుర్తిరూరల్, మే 1 : కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో పలు సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలు చోట్ల కార్మికుల జెండాలను ఎగుర వేశారు. కల్వకుర్తి పట్టణం పాలమూరు చౌరస్తాలో నియోజకవర్గ ఇన్‌చార్జి పరశురాములు సీపీఐ జెండాను ఎగుర వేశారు. మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కల్వకుర్తి ఎల్ఐసీ కార్యాలయం వద్ద మేడే వేడుకలను జరుపుకున్నారు. ఐసీఈయూ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షుడు హుస్సేన్ ఏఐఐఈఏ కార్మిక జెండాను ఆవిష్కరించారు. అలాగే కల్వకుర్తి మండలం ముకురాల గ్రామంలో కార్మికులు పతాకావిష్కరణ చేయగా తర్నికల్ గ్రామంలో కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్‌లను అమలులోకి తీసుకువచ్చిందని విమర్శించారు. ఈనెల మే 20న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కల్వకుర్తి మండలం మార్చాల కాటన్ మిల్ వద్ద కార్మిక సంఘం నాయకుడు సూర్య ప్రకాశ్‌రావు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాజీ ఎడ్మ సత్యం, సదానందగౌడ్, రాజేందర్, నాయకులు శ్రీనివాసులు, రాజు, మైబు, శివుడు, ప్రశాంత్, నర్సింహ, మోహన్, ఆంజనేయులు, చెన్నయ్య, పరశురాములు, బాల్ రెడ్డి సురేశ్‌గౌడ్, వినయ్ పాల్గొన్నారు.

వంగూరు/వెల్దండ మండలాల్లో..

వంగూరు/వెల్దండ, మే 1 : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ కార్యాలయం వద్ద విద్యుత్ 1104 యూనియన్ కార్మికులు, టీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు, సీఐటీయూ జిల్లా నాయకుడు శివరాములు వారి కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా వెల్దండ మండల కేంద్రంలో గురువారం 1104 విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ సెక్షన్ లీడర్ బంగారి అధ్యక్షన మేడే వేడుకలను కార్మికులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్‌వద్ద 1104 యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబు జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ డివిజన్ కార్యదర్శి తిరుపతయ్య, నాయకులు నాగేందర్, దయాకర్, రాంచందర్, నిరంజన్, రఘునాథన్, డివిజన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, తిరుపతయ్య, నర్సిరెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, మే 1 : కోడేరులో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ, సీపీఎం గ్రామ కార్యదర్శి రవి, సభ్యులు శివయ్య, లక్ష్మయ్య, వెంకటయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు, ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో సీపీఐ జెండా ఎగురవేస్తున్న సీపీఐ నాయకుడు పరశురాములు

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, మే 1 : మండలంలోని పాలెం, వెల్గొండ, బిజినేపల్లి గ్రామాల్లో మేడే సందర్భంగా సీఐటీయూ నాయకులు ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, అశోక్, భూపేశ్, నాగరాజు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, మే 1 : తిమ్మాజిపేట మండలంలో మేడే వేడుకలు గురువారం ఘనంగా జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని టీజీబీసీఎల్ (మద్యం డిపో) వద్ద సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాలనర్సింహ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మరికల్‌లో కార్మిక సంఘం అధ్యక్షుడు జోగు నర్సింహ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, మే 1 : కొల్లాపూర్‌లోని బస్టాండ్ సమీపంలోని కరెంట్ ఆఫీసు ఎదుట ఉన్న ఏఐటీయూసీ సంఘం సభ్యులు జెండావిష్కరణ చేసి మేడే వేడుకలను జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఇందిరమ్మ, కురుమయ్య, యూసుఫ్, శివుడు, సత్యనారాయణ, గంగన్న పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటరూరల్, మే 1 : మేడే స్ఫూర్తితో ప్రజాపోరాటాలను నిర్మించి ముందుకు కొనసాగుతామని సీపీఎం మండల కార్యదర్శి సైదులు అన్నారు. పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో పట్టణ కార్యదర్శి రాములు సీపీఎం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బాలకిష్టయ్య, స్వామి, రాజు, రఘునందన్, సీతారాం, మోహన్ మహబూబ్ ఆలీ, లక్ష్మణ్‌నాయక్, లాలయ్య, నరేందర్ పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, మే 1: మండలంలోని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆయా గ్రామాల్లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు చంద్రయ్య, గోపాల్, ప్రేమ్‌కుమార్, సాయిలు, శ్రీశైలం, వెంకటయ్య, అంజి, లక్ష్మి, చంద్రకళ, రాములు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, మే 1 : మండలంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ కార్మిక సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మేడే సంబురాల్లో పాల్గొని సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సైదులు, హుస్సేన్, రేణుబాబు, జహీం గౌరీ, తిరుపతయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

బల్మూర్‌లో..

బల్మూరు, మే 1 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను అణిచివేసే కుట్ర చేస్తుందని, అందుకు కార్మికులు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం మండల కార్యదర్శి శంకర్‌నాయక్ అన్నారు. గురువారం మేడే సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య, అంజి, శంకర్, ఈశ్వరయ్య, రాజు, ఆంజనేయులు, అరుణ ఉన్నారు.

కోడేరులో ఎర్ర జెండాను ఎగుర వేసిన అనంతరం మాట్లాడుతున్న నర్సింహ

తిమ్మాజిపేట : స్టాక్ పాయింట్ వద్ద జెండాను ఎగురవేసిన సీపీఐ సభ్యులు

ప్రాజెక్టులను సంపూర్ణంగా పూర్తి చేస్తాం

- పీఆర్ఎల్ఐలోని నాలుగు రిజర్వాయర్లను నింపేందుకు చర్యలు చేపడుతాం
- ఎంజీకేఎల్ఐ మోటర్లను వినియోగంలోకి తెస్తాం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పాలమూరు ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న మంత్రులు

నాగర్‌కర్నూల్/కోడేరు/కొల్లాపూర్ రూరల్, మే 1 : పాలమూరు ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం పాలమూరు-రంగా రెడ్డిప్రాజెక్టులో ప్రధాన భాగ మైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పంప్‌హౌజ్, ప్యాకేజీ 2 ఓపెన్ కెనాల్, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మొదటి లిఫ్ట్, వనపర్తి జిల్లా రేవల్లి మండలం ఏదుల రిజర్వాయర్ స్టేజ్-2, కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పంప్‌హౌజ్, సొరంగం, కాల్వ నిర్మాణ పనులను, వట్టెం వద్ద గల టన్నెల్ పనులను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ వేగవంతం చేయడాని కి, సమస్యల పరిష్కారం, అవాంతరాలను తొలగించడానికి తాము ప్రాజెక్టులను సందర్శించినట్లు చెప్పారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను సంపూర్ణంగా ఆర్థిక సంవత్సరంలో 2026 మార్చి 31 వరకు అన్ని విధాలుగా పనులను పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులో భాగంగా నార్లాపూర్, ఏదుల, వట్టెం కర్వెన రిజర్వాయర్లలో 50 టీఎంసీ నీటిని నింపడానికి ఆరు నెలల సమయం పెట్టుకొని ఏయే పనులు చేయాలో పూర్తి చేస్తామన్నారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026 మార్చి వరకు నిర్దిష్ట గడువు నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎంజీకేఎల్ఐ మోటర్లను వినియోగంలోకి తెస్తామన్నారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలోగా పూర్తి చేస్తాం

వచ్చే ఏడాది మార్చి ఆర్థిక సంవత్సరంలోగా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిహామీ ఇచ్చారు. ప్రాజెక్టుల సందర్శన అనంతరం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల సైతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 2027 మార్చి వరకు ఉదండాపూర్ వరకు పూర్తయ్యే ప్రణాళికతో పనులు సాగుతున్నాయన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును సైతం పూర్తి చేయాలనే ధృడ సంకల్పంతో ఉన్నామని, దొరకని ఆరుమృతదేహాల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొల్లాపూర్ మండలం నార్లాపూర్ సమీపంలో పాలమూరు రంగా రెడ్డి, ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టు వద్ద మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృషారావు ప్రాజెక్టులను సందర్శించారు. పాలమూర్-రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వారి సమస్యలు తెలిపారు. కాగా మంత్రి వారికి ఎలాంటి హామీ ఇవ్వలేదు. మంత్రుల వెంట ఎంపీ మల్లురవి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, నారాయణరెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, సీఈ విజయభాస్కర్ రెడ్డి, డీసీసీడీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఈలు, ఈఈలు డీఈలు, కొల్లాపూర్ ఆర్డీవో బన్సిలాల్, పాల్గొన్నారు.

ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

ఖానాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బిజినేపల్లి, మే 1 : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోళ్లు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఖానాపూర్‌లో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం మొత్తంలో 13 కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. సన్నరకం వడ్లు పండించిన ప్రతి రైతుకూ క్వింటాకు రూ.500బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విండో చైర్మన్ బాలరాజుగౌడ్, రాములు, బంగారయ్య, వెంకటస్వామి, తిరుపతయ్య, నసీర్, రవి, నవీన్, రమణగౌడ్, వెంకటేశ్‌గౌడ్, ఏవో నీతి పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం

నాగర్‌కర్నూల్, మే 1 : తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాతికార సంస్థ, కలెక్టర్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను గురువారం ప్రారంభించారు. జూన్ 6వ తేదీ వరకు ఉచిత క్రీడా శిక్షణా శిబిరాలు కొనసాగుతాయన్నారు. ఈ మేరకు శుక్రవారం నాగర్‌కర్నూల్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఆవరణలో ఫుట్‌బాల్ శిక్షణ శిబిరాన్ని జిల్లా యువజన, క్రీడల అధికారి సీతారాం ప్రారంభించారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జయసింహ పల్లెడ్డి, కోచ్ భరత్, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వేసవి కరాటే శిక్షణ ప్రారంభం

శిక్షణను ప్రారంభిస్తున్న ఎడ్మ సత్యం

కల్వకుర్తి, మే 1 : కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మాస్టర్ వెంకటేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి కరాటే శిక్షణను కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వర్కాల భాస్కర్‌రెడ్డి, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, BRINADA KUMARI KL D/O K LAZARUS, R/o H-No: 1-3-111/2, Rajendra Nagar, Mahabubnagar town and Dist., T.G., hereby State that I have changed my name from BRINADA KUMARI KL (as per my educational Certificates and Aadhar card recorded) to K.L. BRUNDA.
NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పీఎస్ సమీపంలో బాలిక ఆత్మహత్యాయత్నం

తిమ్మాజిపేట, మే 1 : తనకు న్యాయం చేయలంటూ బాలిక పోలీస్‌స్టేషన్ సమీపంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. జడ్చర్ల మండలానికి చెందిన ఓ మైనర్ బాలిక(17) తనతో కలిసి చదువుతున్న యువకుడు ప్రేమించుకున్నట్లు తెలిసింది. ఇద్దరి పెండ్లి విషయంలో యువకుడు సంశయంలో పడడంతో కొన్ని రోజులుగా ఇరు కుటుంబాలు పెద్దమనుషుల వద్ద పంచాయితీ పెట్టారని సమాచారం. సమస్య పరిష్కారం కాక పోవడంతో గురువారం తిమ్మాజిపేట పోలీస్‌స్టేషన్‌కు ఇరు వర్గాలు వచ్చారని, అక్కడ కొంత వాదన జరుగుతున్న సమయంలో మనస్తాపానికి గురైన బాలిక స్టేషన్ బయట రోడ్డుపైకి ఇచ్చి తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగింది. వెంటనే గమనించిన పోలీసులు ఆమెను జడ్చర్ల దవాఖానకు తరలించారు. ఈ విషయమై ఎస్సై నరేందర్‌రెడ్డిని సంప్రదించగా.. తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

తిమ్మాజిపేట, మే 1 : మండలం ఇప్పలపల్లి గ్రామ సమీపంలో ట్రాక్టర్ కింద పడి, దవాఖానలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు ఏఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఆయన వివరాల మేరకు ఉర్కొండ గ్రామానికి చెందిన నేరళ్లపల్లి రాములు(45) కూలీ పనులు చేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం గ్రామం నుంచి తిమ్మాజిపేట మండలం ఇప్పలపల్లికి ట్రక్టర్‌లో గ్రానేట్ రాయి తీసుకొని వచ్చి గ్రామంలో దించి, స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా గ్రామ సమీపంలో మలుపు వద్ద కిందపడడంతో అతనిపై నుంచి ట్రాక్టర్ వెళ్లగా తీవ్రంగా గాయపడాడు. అతడిని మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు ఏఎస్సై తెలిపారు. మృతుడి కుమారుడు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

ఉరేసుకొని యువకుడు మృతి

తాడూరు, మే 1 : ఇంట్లో ఉన్న కిటికీకి బట్ట సహాయంతో ఉరేసుకొని ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని సిర్సవాడలో గురువారం చోటు చేసుకున్నది. మృతుడి నాయనమ్మ రామలక్ష్మమ్మ కథనం మేరకు బుధవారం రాత్రి రమేశ్(29) తిన్న తర్వాత బయట పడుకున్నాను. ఉదయం రమేశ్ లేవేం దుకు తలుపు తీయగా అప్పటికే కిటికీకి ఉరేసుకొని కనిపించడు. కుటుంబ సభ్యులు గమనించి నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఘటనకు సంబంధించి మృతుడి నాయనమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని ఎస్సై గురు స్వామి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చారకొండ, మే 1 : కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మర్రిపల్లి-చారకొండ వరకు చేపట్టిన బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా మండల కేంద్రంలో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ జానిరాంనాయక్ గురువారం పేర్కొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు కలెక్టర్, ఎస్పీ అభినందనలు

విద్యార్థులను సన్మానించిన కలెక్టర్, ఎస్పీ

నాగర్‌కర్నూల్, మే 1: ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్‌రఘునాథ్‌లు అభినందించారు. ఈ మేరకు కలెక్టర్ నుంచి సందేశం గురువారం కలెక్టరేట్‌కు వచ్చిన 550 మార్కులకు పైగా వచ్చిన 27మంది విద్యార్థులను కలెక్టర్, ఎస్పీలు శాలువాలతో సన్మానించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలకు చెందిన విద్యార్థులకు ట్యాబులు బహూకరణ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతిలో 13వ స్థానంలో నిలిపిన విద్యా శాఖను కలెక్టర్, ఎస్పీలు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు తొలిమెట్టు అని, రానున్న ఉన్నత విద్యలోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఈవో రమేశ్‌కుమార్, నోడల్ అధికారి కుర్మయ్య, సెక్టోరల్ అధికారులు షర్ఫొద్దీన్, వెంకటయ్య, ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

6 నుంచి రాజీవ్ యువశక్తి పథకం ఇంటర్వ్యూలు

కల్వకుర్తి రూరల్, మే 1 : రాజీవ్ యువశక్తి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు వివిధ బ్యాంకుల దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తునట్లు కల్వకుర్తి ఎంపీడీవో వెంకట్రాములు గురువారం తెలిపారు. 6న ఊర్కొండ మండలం మాధారం యుకో బ్యాంకు లబ్ధిదారులకు, 7న ఎస్‌బీఐ(ఏడీబీ) లబ్ధిదారులకు కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో, 8న రఘుపతిపేట యూనియన్ బ్యాంకు లబ్ధిదారులకు యూనియన్ బ్యాంకులో, 9న తెలంగాణ బ్యాంకు లబ్ధిదారులకు కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తునట్లు ఎంపీడీవో తెలిపారు. యువశక్తి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

బల్మూర్‌లో తాగునీటి ఎద్దడి

బల్మూరు, మే1: మండలంలోని పోలిశెట్టిపల్లి, తుమ్మెన్ పేట ఆయా గ్రామల్లో కొన్ని రోజులుగా నీటి సమస్య ఉందని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. కొన్నిరోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో నీటిసమస్య ఉన్న ఎవరూ స్పందించడం లేదని గ్రామస్తులు వాపోయారు. మరికొన్ని గ్రామాల్లో కన్నివార్డులు, కాలనీలో ఇండ్ల సరిపోవడంతో పాటు నీళ్లు రోడ్డుపై పారుతన్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వేసవికాలంలో సక్రమంగా నీటి సరఫరా చేయాలని గ్రామాస్తులు, మండల ప్రజలు కోరుతున్నారు. మిషన్ భగీరథ ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవతీసుకుని గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా మదన్‌మోహన్

నాగర్‌కర్నూల్ రూరల్, మే 1 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా మదన్‌మోహన్ గురువారం కళాశాలలో బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం కమిషనర్ నుంచి ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మదన్‌మోహన్ మాట్లాడుతూ తనకు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు అప్పగించడం కళాశాలకు విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలందిస్తానని కళాశాలను అభివృద్ధి మార్గంలో నడిపించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కళాశాల అధ్యాపకులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ మదన్ మోహన్‌ను ఈ సందర్భంగా శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఊర్కొండ, మే 1 : మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అబ్దుల్ రహమాన్ బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి గురువారం మృతుడి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి

బిజినేపల్లి, మే 1 : అర్హులైన రైతులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మండలంలోని వెల్గొండ గ్రామస్తులు గురువారం ఎంపీడీవో ఖతాలప్పకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భూపేశ్, శ్రీనివాసులు ఉన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

కేసీఆర్‌కు పేరు వస్తుందని

పాలమూరును పక్కన పెట్టారు

- హెలిక్యాప్టర్‌లో పర్యటనకు వస్తే ప్రాజెక్ట్ పూర్తి కాదు
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాజిపేట, మే 1 : పాలమూరు-రంగా రెడ్డిప్రాజెక్ట్ పనులు 90 శాతం పూర్తి కావడంతో.. పనులు పూర్తి చేస్తే ఎక్కడ కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసు తోనే కాంగ్రెస్ ప్రభుత్వం పాల మూరు ప్రాజెక్ట్‌ను పూర్తి చేయకుండా పక్కన పెట్టిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గురువారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్‌మాట్లాడుతూ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. వలసల జిల్లా పాలమూరు రైతాంగాన్ని ఆదుకునేందుకు, ఇక్కడి రైతులకు సాగు నీరు అందించేందుకు నాడు మాజీ సీఎం కేసీఆర్, పాల మూరు-రంగా రెడ్డిప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. ప్రాజెక్ట్‌లు 90 శాతం పూర్తి కాగా, మిగిలిన పనులు పూర్తి చేసే సమయంలో, ప్రభుత్వం మారడంతో పూర్తి చేయలేకపోయారన్నారు. నల్లమల్ల బిడ్డను అని చెప్పుకొని సీఎం రేవంత్ రెడ్డి, కావాలని ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టారని ఆరోపించారు. 16నెలల కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో తట్టెడు మట్టి తీయ లేదన్నారు. వరంగల్ సభలో మాజీ సీఎం కేసీఆర్, పాలమూరు ప్రాజెక్ట్ గురించి ప్రస్థావించడం తోనేప్రభుత్వంలో కదలిక వచ్చిందన్నారు. దీంతో ఆగమేఘాలపై, మంత్రి ఉత్తమ్‌కుమార్ ప్రాజెక్ట్